

## ఖమ్మం విద్యుత్‌శాఖలో షాకింగ్ స్కాం!

అధికార పదవిని అవినీతి సాధనంగా మలుచుకుంటే ఎంతటి పరిణామాలు కలుగుతాయో ఖమ్మం విద్యుత్ శాఖలో తాజా ఘటన మరోసారి నిరూపించింది. తిరుమలాయపాలెం ఎలక్ట్రికల్ శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్. భాస్కరరావు, లైన్‌మన్ యు. జగత్ జీవన్ లు కలిసి రైతుల నుంచి రూ.90 వేల లంచం వసూలు చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. చింతల్ తండాకు చెందిన రైతులు కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కొరకు దరఖాస్తు చేసిన సమయంలో అధికారులే డబ్బు డిమాండ్ చేశారని తెలిసింది.


W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

6-8-2025






# కాళేశ్వరం వందల కోట్లు ఎవరు మింగారు?

## కాళేశ్వరం పిల్లర్ల పాపం ఎవరిది?

- మామ - అల్లుడు పిల్లర్లు సరిచేస్తారా?
- జస్టిస్ నివేదికకు బీఆర్ఎస్ ఎందుకు భయపడుతుంది?
- బట్టలా ఉతికేస్తామంటే నిజాలు తుడవబడతాయా?
- మంత్రి పొంగులేటి ఫైర్

ఖమ్మం, మహా

తెలంగాణ రాజకీయ వాతావరణాన్ని గణనీయంగా తుడిచిపెట్టేస్తున్న చర్చ - కాళేశ్వరం ప్రాజెక్టు - దానిపై వస్తున్న వ్యాఖ్యలు, నివేదికలు, ఆరోపణలు, ప్రతి ఆరోపణలతో రాష్ట్ర ప్రజలను ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేశాయి. నేడు ఈ విషయంలో అధికార-ప్రతిపక్ష నేతల మధ్య తీవ్ర మాటల తూటాలు పేలిపోతున్నాయి. ముఖ్యంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేసిన వ్యాఖ్యలు అధికార పార్టీ వైఖరికి ప్రతీకగా నిలుస్తున్నాయి. మరోవైపు, మాజీ మంత్రి హరీష్ రావు ప్రత్యుత్తరంగా చేసిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఈ ఘర్షణను మరింత రాజేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో "కాళేశ్వరం ఎవరిదీ?" అనే ప్రశ్నను ప్రజలు, విశ్లేషకులు ప్రశ్నించకుండా ఉండలేకపోతున్నారు. ఈ శక్తిమంత రాజకీయ దాడుల్లో నిజమెవరిది? బాధ్యత ఎవరిది? దోషులు ఎవరు?



08



05

## ఆస్పిరేషన్ జిల్లా నుండి ఇన్స్పిరేషన్ జిల్లాగా మారాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆస్పిరేషన్ జిల్లాగా కాకుండా దేశానికే ఆదర్శంగా నిలిచే ఇన్స్పిరేషన్ జిల్లాగా రూ పాం తరం చెందాలనే లక్ష్యంతో ప్రతి శాఖ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సూచించారు.



06

## డబల్ బెడ్రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యం

ఖమ్మం జిల్లాలో పెండింగ్ ఉన్న 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందిం చడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అనుదీప్ అన్నారు.



02

## కాళేశ్వరం ప్రెజెంటేషన్‌కు గులాబీ శ్రేణుల హాజరు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను వీక్షించేందుకు ఖమ్మం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో గులాబీ నేతలు, కార్యకర్తలు సమావేశమయ్యారు.

## ఫేక్ హాజరుతో పంచాయతీ కార్యదర్శులు

- 50 మందికి షోకాజ్ నోటీసులు
- 8 మంది కార్యదర్శులు విధులనుండి తొలగింపు
- ఫోటో పెట్టి హాజరైనట్లుగా మోసం.
- పంచాయతీ కార్యదర్శులపై కలెక్టర్ల కఠిన చర్యలు



08

FOLLOW: @ANNTELUGU
6-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# భద్రాచలం ఎంఎల్ఏపై చర్యలు తీసుకోవాలి

- సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడాన్ని ఖండిస్తున్నాం
- గిరిజన తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టొద్దు
- బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్

**ఖమ్మం సిటీ, మహా:** ఎస్టి జాబితా నుండి లంబాడీలను తొలగించాలని భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావ్, ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపురావుతో పాటు మరికొంతమంది కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాన్ని ఖండిస్తున్నామని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మరోసారి గిరిజన తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి వైరాన్ని పెంచే విధంగా పాలకులు చేస్తున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన భద్రాచలం ఎంఎల్ఏపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని మంత్రులకు, ముఖ్యమంత్రికి, రాజకీయ గురువు అయిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలియకుండా తెల్లం వెంకట్రావ్ పిటిషన్ వేయగలడా అని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం స్పందించి వెంకట్రావ్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రావడానికి బంజారాల మద్దతు తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత వారిని విస్మరిస్తోందన్నారు. బంజారాలకు మంత్రి పదవి ఇవ్వకుండా నామమాత్రపు పదవులిచ్చి అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. లగచర్ల ఘటనను మనసులో పెట్టుకుని రేవంత్‌రెడ్డి కావాలనే లంబాడీలపై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. వెంటనే తెల్లం వెంకట్రావ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బంజారా సీనియర్ నాయకులు బాణోత్ కిషన్ నాయక్, అడ్వకేట్ జెఏసి నాయకులు ధరావత్ వీరన్న నాయక్, ధరావత్ ప్రసాద్ నాయక్, జర్పుల బాలకృష్ణ నాయక్, బాణోత్ శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయ కార్మికుల వినతి పత్రం

**కొణిజర్ల, మహా:** భారతీయ కిస్తాన్ మజ్దూర్ యూనియన్ అనుబంధ సంఘం కొణిజర్ల మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల రెవిన్యూ కేంద్రాలలో ఉన్న అధికారులకు వినతి పత్రం అందించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు .ఇప్పుడు వాగ్దానాలను పక్కనపెట్టి వ్యవసాయ కార్మికుల సమస్యలను గాలికి వదిలేసారని విమర్శించారు. భూమిలేని వ్యవసాయ కార్మిక మహిళలకు 12,000 ఆత్మీయ భరోసా పథకం కింద అందిస్తామని హామీ ఇచ్చారు , కానీ జాతీయ ఉపాధి హామీ పథకం లో ఉన్న మహిళలకే ఇది ఇది వర్తిస్తుందని మెలిక పెట్టారని , ఈ నిబంధనను తొలగించి వెంటనే ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులు కూడా పెన్షన్ అందించాలని కోరారు . పెన్షన్ అందుకుంటున్న లబ్ధిదారులకు హామీ ఇచ్చిన విధంగా పెన్షన్లు పెంచాలని కోరారు. సహజంగా అసహజంగా మరణానికి గురి అయ్యే వ్యవసాయ కార్మికులకు కూడా బీమా పథకాన్ని అమలు చేయాలని అన్నారు . పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని భారతీయ కిసాన్ మజ్దూర్ పిలుపులో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పిట్టల రాంబాబు కొణిజర్ల మండల కేంద్రంలో ఉన్న డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు, మండల కమిటీ సభ్యులు యాస వెంకటేశ్వరరావు, గడల శ్రీనివాసరావు , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతల మల్లయ్య పెనుగొండ వెంకటి అడపా వెంకయ్య లక్ష్మయ్య కె ప్రసాద్ పాల్గొన్నారు.



## సిపిఐ విస్తరణకు సూత్రధారి హేమంతరావు

**కొనిజర్ల, మహా:** పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడి ఖమ్మం ఉమ్మడి జిల్లాలో సిపిఐ విస్తరణకు సూత్రధారి, పాత్రధారిగా వ్యవహరించిన ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి,కామ్రేడ్ దొండపాటి వెంకయ్య అని తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు మంగళవారం నాడు కొణిజర్లలో,సిపిఐ కార్యదర్శి స్వర్ణ రమేష్ అధ్యక్షులు జరిగిన అమరజీవి దొండపాటి వెంకయ్య 47 వర్ధంతి సభలో వారు పాల్గొని ప్రసంగించారు కేంద్రంలో బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక కర్షిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు వారు ఆరోపించారు పాలకులు నిర్లక్ష్యం వల్ల దేశంలో ఉపాధి అవకాశాలు లేక ఉద్యోగాలు లేక యువతి యువకులు నిరాశకు గురవుతున్నారని వారు విమర్శించారు ఆనాటి త్యాగ వీరుల స్ఫూర్తితో తమ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సమయత్వం కావాలని వారు పిలుపు ఇచ్చారు. ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు ,దొండపాటి రమేష్ ,తోట రామాంజనేయులు, లక్ష్మీనారాయణ సిపిఎం నాయకులు కొప్పుల కృష్ణయ్య మండల సిపిఐ కార్యదర్శి గడల భాస్కర్ సహాయ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ దొండపాటి లక్ష్మి ,జిల్లా సమితి సభ్యులు పాపగంటి సుదర్శన్ సీనియర్ నాయకులు పివి రావు కొనేజర్ల సిపిఐ సహాయ కార్యదర్శి తోటపల్లి సీతారాములు తండు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ అధికారులకు క్యాష్ రివార్డు

**ఖమ్మం, మహా:** ఉత్సాహంతో పనిచేసే పోలీస్ సిబ్బందిని మరింత ప్రోత్సహిస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఇటీవల జిల్లాలో గంజాయి వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో కష్టపడి పనిచేసిన టాస్క్ ఫోర్స్ పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎస్ కె. ఖాసీంఅలీ, కానిస్టేబుల్ వి.గోపి, యం.సతీష్ లను పోలీస్ కమిషనర్ అభినందించి, క్యాష్ రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... 33 గంజాయి కేసుల్లో 120 మంది నిందుతులను అరెస్ట్ చేయడంలో,192 కేజీల గంజాయి పట్టుకోవడంలో ఈ సిబ్బంది కీలకంగా వ్యవహరించారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ.. సమాజ రక్షణ కోసం అంకితభావంతో భాధ్యతలు నిర్వహిస్తూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.





## జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఐటిడిఏ పీవో

**ఖమ్మం, మహా:** ఖమ్మం కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌కు మొక్కను బహూకరించారు.

## కాళేశ్వరం ప్రెజెంటేషన్‌కు గులాబీ శ్రేణుల హాజరు

**ఖమ్మం, మహా:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను వీక్షించేందుకు ఖమ్మం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో గులాబీ నేతలు, కార్యకర్తలు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గులాబీ శ్రేణులకు ప్రెజెంటేషన్ ఉద్దేశాన్ని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతులకు జీవనాధారం అనే విషయాన్ని గుర్తు చేశారు. సభలో జార?ండ్ మాజీ సీఎం శిబూ సురేన్ మృతిపట్ల బీఆర్ఎస్ నేతలు సంతాపం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన ఇచ్చిన మద్దతును గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, బానోత్ చంద్రావతి, నాయకులు లింగాల కమల్ రాజ్, కూరాకుల నాగభూషణం, ఎండి ఖమర్, పగడాల నాగరాజు, పలువురు మండల అధ్యక్షులు, మైనారిటీ నేతలు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి, ఖమ్మం నియోజకవర్గాల నుంచి వందలాదిగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు ప్రెజెంటేషన్‌ను ఆసక్తిగా వీక్షించాయి.

# విద్యా ప్రమాణాలు పెంచేందుకు పటిష్ట చర్యలు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- 8వ తరగతి చదివే ఆడపిల్లలకు సైకిల్స్ పంపిణీ
- ఏదులాపురంలో జేఎన్టీయూ  ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి 110 కోట్లు మంజూరు
- ఏదులాపురం మున్సిపల్ ప్రాంతంలో పర్యటించి పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్ లను పంపిణీ చేసిన మంత్రి




**ఖమ్మం, మహా:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంగళవారం ఏదులాపురం జెడ్పీ హైస్కూల్ ఆవరణలో పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో 1వ, 59వ, 60వ డివిజన్ లలో 8వ తరగతి చదివే ఆడ పిల్లలకు సైకిల్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది పాలేరు నియోజక వర్గంలోని 8 నుంచి 10వ తరగతి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాలికలకు సైకిల్స్ పంపిణీ చేశామని మంత్రి గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ సంవత్సరం 8వ తరగతి వచ్చిన బాలికలకు, ఇంటర్ ప్రభుత్వ కళాశాలల్లో కొత్తగా చేరిన బాలికలకు సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. నేడు ఏదులాపురం మున్సిపాలిటీలో, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 3 డివిజన్ కలుపుకుని 191 సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. డ్రాప్ ఔట్ తగ్గాలని, బాలికల విద్య ప్రోత్సహించాలని వ్యక్తిగతంగా ట్రస్ట్ నుంచి అందిస్తున్నామని అన్నారు. పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించాలనే లక్ష్యంతో తల్లిదండ్రులు కొవ్వొత్తుల కరిగి పోతూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మనల్ని చదివిస్తున్న అమ్మా, నాన్నలను గుర్తు చేసుకుంటూ మనం పెట్టుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు కృషి చేయాలని, తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అన్నారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. గతంలో గురుకులాల్లో పిల్లలకు సరైన ఆహారం పెట్టలేదని అన్నారు. ఎన్నికల సమయంలో హామి ఇవ్వకపోయినా గురుకులాల దుస్థితి చూసి 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని అన్నారు.

# ప్రసవాల సంఖ్యను పెంచాల్సిందే

**నేలకొండపల్లి, ఆగస్టు 5 మహా:** ప్రభుత్వ హస్పిటల్ ప్రసవాల సంఖ్య ను పెంచాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్ గౌడ్ సూచించారు. మండల కేంద్రంలోని సీహెచ్సీ లో వైద్యులు, ఏఎన్యాం, ఆశా కార్యకర్తల సమావేశం ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో ప్రసవాల సంఖ్య తీరు బాధకరంగా ఉందని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అందుతున్న సేవల గురించి వారికి అవగాహాన కల్పించాలని సూచించారు. జిల్లాలోనే ఆదర్శంగా నిలిచేలా ప్రసవాలను పెంచాల్సిందేనని అన్నారు. అందుకు –అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం పీహెచ్సీ, సీహెచ్సీ లు రెండు గా విడిపోతున్నప్పటీకీ ఇరువురు కో–ఆర్డినేషన్ చేసుకుని టార్గెట్ ను చేరుకోవాలని అన్నారు. ప్రతీ ఇంటిని



సందర్శించాలి... గర్భిణీలను నమోదు చేయించాలని అన్నారు. సాధారణ కాన్పుల వలన కలిగే ప్రయోజనాల గురించి గర్భిణీలకు వివరించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. జ్వర పీడీతులను గుర్తించి సీహెచ్సీ కి తరలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీయంఅండెచ్వో బీ.చందునాయక్, ఆసుపత్రి సూపరిండెంట్ బీ.మంగళ, డాక్టర్.నాగమణి, డాక్టర్. ఎండీ.సన, డాక్టర్ అర్జున్ గౌతమ్, సీహెచ్వి శాంతిరాణి, హెచ్ఐవో లు చంద్రశేఖర్, వీరన్న పాల్గొన్నారు.

# ఈ నెల 7న కలెక్టరేట్ నందు టెస్కో స్టాల్ ఏర్పాటు

**ఖమ్మం,మహా:** జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 7 న (గురువారం) ఖమ్మం కలెక్టరేట్ లో టెస్కో స్టాల్ ను ఏర్పాటుచేస్తున్నట్లు చేనేత డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ బొట్టు వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అన్ని రకాల వస్త్రాలపై 30 శాతం, రాజ్ కోట్ ఇక్కత్ సిల్క్ చీరలపై 40 శాతం, ఎంపిక చేసిన వస్త్రములపై 50 శాతం ప్రత్యేక తగ్గింపు ఇస్తున్నట్లు డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ అన్నారు. టెస్కో చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి, కాలుష్యాన్ని పర్యావరణాన్ని రక్షించి, చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడమే కాక, రాష్ట్రంలో లక్షలాది మంది చేనేత కార్మికులకు పని కల్పించి, చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలని డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ పేర్కొన్నారు.

## సమాజం మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

**కామేపల్లి, ఆగస్టు 5 మహా:** నేటి సమాజం మత్తు ప్రపంచంలో మునిగిపోతుంది దానికి దూరంగా ఉండాలి అని జిల్లా ప్రోగ్రాం అధికారి రామారావు అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ఆశ కార్యకర్తలతో నిర్వహించిన



సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు వివరాలు అరా తిశారు నాన్ కమ్యూనికబుల్ డిసీస్ అనగా హైపర్ టెన్షన్ (%దీూ%), డయాబెటిక్ ( షుగర్) మరియు క్యాన్సర్ మీద పూర్తిగా అవగాహనకల్పించారు, సమాజంలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. విలువైన జీవితం మీద అవగాహన కలిగి చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యురాలు డాక్టర్ శిరీష, జిల్లా ప్రోగ్రామ్ అధికారి దుర్గా,కే వెంకటేశ్వర్లు,హెచ్ ఈ ఓ, జె శ్రీనివాసరావు, రాధాకృష్ణ, నరేంద్రనాయక్ లక్ష్మి సూపర్వైజర్లు, ఎంఎల్హెచ్పిస్ హెల్త్ అసిస్టెంట్స్ మేల్ అండ్ ఫిమేల్ మరియు ఆశాలు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందించిన రావెళ్ల కృష్ణారావు

**నేలకొండపల్లి, ఆగస్టు 5 మహా:** అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు, రేషన్కార్డులు అందించాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కోరారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మోటాపురం సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు కలిసి వినతి పత్రం ను అందించారు. మండలం లోని వివిధ గ్రామాలలో రేషన్కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారని కోరారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను అర్హత కలిగిన వారికి అందించాలని కోరారు. నేలకొండపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తరలించకుండా కొనసాగించి..మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలని కోరారు. అదే విధంగా వివిధ సమస్యల ను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. మంత్రి చొరవ తో పాలేరు లో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# మండల అభివృద్ధికి 77 ట్లు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- 46 కోట్లతో తిరుమలాయపాలెం మండలంలో ఐటిఐ కళాశాల ఏర్పాటు
- మండలంలో ఉన్న ఆసుపత్రి 50 పడకలకు అప్ గ్రేడ్
- తిరుమలాయపాలెంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్., కల్యాణ లక్ష్మీ చెక్కులను, నూతన రేషన్ కార్డులను అందజేసిన మంత్రి పొంగులేటి

**తిరుమలాయపాలెం, మహా:** తిరుమలాయపాలెం మండలం అభివృద్ధికి 77 కోట్ల 50 లక్షల పైగా నిధులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంగళవారం తిరుమలాయపాలెంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్., కల్యాణ లక్ష్మీ చెక్కులను, నూతన రేషన్ కార్డులను అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వారం రోజుల తర్వాత నిన్న రాత్రి కురిసిన వర్షం రైతాంగానికి మేలు చేస్తుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పనులు సమాంతరంగా చేపట్టామని అన్నారు. తిరుమలాయపాలెం (మామిళ్ళకుంట) నుండి ఎదుల్లచెరువు వరకు ఒక కోటి 10 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, తిరుమలాయపాలెం నుండి పిండిప్రోలు వయా డొంక వరకు 2 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో 45 కోట్లతో ఐటిఐ కళాశాల మంజూరు చేశామని, దీని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, విద్యార్థులకు తరగతులు కూడా ప్రారంభిస్తామని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో 30 పడకల ఆసుపత్రి 26 కోట్లతో 50 పడకలకు అప్ గ్రేడ్ చేస్తున్నామని అన్నారు. తిరుమలాయపాలెం నుంచి ముల్కలపల్లి బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కోటి 50 లక్షలు, అంతర్గత సిసి రోడ్లకు 92 లక్షలతో పూర్తి చేసి మరో 50 లక్షలు మంజూరు చేశామని అన్నారు. తిరుమలాయపాలెం మండల హెడ్ క్వార్టర్ కు 77 కోట్ల 50 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్యతగా పాలన సాగిస్తున్నదని అన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుండి సరఫరా చేస్తున్న సన్న బియ్యం సరఫరా, మొదటి విడత 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.




## సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు చర్యలు చేపట్టాలి



**తిరుమలాయపాలెం,మహా:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రకృతి వైద్యశాల, సామాజిక ఆర్యోగ కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ఐపీ సేవలు, మెడికల్ ఫార్మసి, ఎమర్జెన్సీ ఓ.టి, క్యాజువాల్టీ, ఇన్ పేషంట్, పురుషుల వార్డు, ప్రసవ గది, ఇసిజి రూమ్, ల్యాబ్ శాంపిల్ గది, ఫీవర్ రిజిస్టర్ పరిశీలించారు. పేషంట్ల వార్డుల కిటికీలకు పరదాలు పెట్టాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని అన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా గర్భిణీ మహిళలు, పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యాధికారులు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండాలని, ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్య కేంద్రంలోని చుట్టుపక్కల ఖాళీ ప్రదేశం, ఆవరణంలో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. సాధారణ ప్రసవాలు జరిగేలా ఆశా సిబ్బంది గ్రామాలలో పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా ప్రత్యేక వైద్య అందించేలాగా చూడాలని తెలిపారు. డెంగ్యూ, మల్లేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన వైద్య పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# అగ్రవర్ణ అహంకారానికి గురైన మత్స్యకారుడు

## ముదిరాజ్ సంఘం కన్వీనర్ బొమ్మకంటి సైదులుపై దాడి తీవ్ర ఖండన

**బోనకల్, మహా:** బలహీన వర్గాలపై జరుగుతున్న అణచివేత చర్యలను ముదిరాజ్ సంఘం తీవ్రంగా ఖండించింది. బోనకల్ మండలం రావినూతల గ్రామంలో ముదిరాజ్ సంఘం సమావేశంలో, మత్స్యకార సంఘం నేత బొమ్మకంటి సైదులు పై జరిగిన భౌతిక దాడి తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. ఈ ఘటనలో బిఆర్ఎస్‌కు చెందిన కొమ్మినేని ఉపేంద్ర, చేబ్రోలు మల్లికార్జునరావులు ప్రత్యక్షంగా దాడికి పాల్పడినట్లు సంఘ సభ్యులు ఆరోపించారు. అగ్రకుల అహంకారంతో ఈ దాడులు జరిగాయని, ప్రజలకు సేవ చేస్తూ తమ వృత్తినే జీవనోపాధిగా మార్చుకున్న మత్స్యకారులను చులకనగా చూడటమే కాకుండా, భౌతికంగా దాడి చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. కులవృత్తులపై అసహిష్ణుతకు ముదిరాజ్ సంఘం గళమెత్తింది ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గణపారపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి రెడ్డిబోయిన ఉద్దండు మాట్లాడుతూ ఎన్నో కష్టాలు పడుతూ, తమ వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకారులను అగౌరవపరిచే ప్రయత్నాలు అమానుషం. ఇలాంటి దాడులకు పాల్పడేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకోకపోతే, ముదిరాజ్ సంఘం ఆందోళనను తీవ్రతరం చేస్తుంది," అని హెచ్చరించారు. ఈ సమావేశంలో రావినూతల మత్స్యసంఘం అధ్యక్షుడు బొమ్మకంటి సైదులు, రెడ్డిబోయిన వీరబాబు (చిన్న బీరవల్లి అధ్యక్షుడు), మంచి బోయిన సైదులు (రావినూతల మత్స్యశాఖ కార్యదర్శి), గణపారపు నాగేశ్వరరావు, సోమనబోయిన రాంబాబు, కోలా శ్రీకాంత్, పెద్ద బీరవల్లి మత్స్యసంఘం అధ్యక్షుడు ఆకం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
6-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఆస్పిరేషన్ జిల్లా నుండి ఇన్స్పిరేషన్ జిల్లాగా మారాలి





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 05 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆస్పిరేషన్ జిల్లాగా కాకుండా దేశానికే ఆదర్శంగా నిలిచే ఇన్స్పిరేషన్ జిల్లాగా రూపాంతరం చెందాలనే లక్ష్యంతో ప్రతి శాఖ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సూచించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రణాళిక అధికారి (సిపిఓ) సంజీవరావు అధ్యక్షత వహించగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సిపిఓ సంజీవరావు మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో వివిధ శాఖలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు విశేష కృషి చేస్తున్న కలెక్టర్ ను అధికారులు సన్మానించారు అనంతరం, కలెక్టర్ మాట్లాడుతూ.. ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్‌గా గుర్తింపు పొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు.కేంద్ర ప్రభుత్వం మరియు నీతి అయోగ్ సంయుక్తంగా వెనుకబడిన జిల్లాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ద్వారా జిల్లాలో అనేక రంగాల్లో విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని, ప్రతి ఉద్యోగి సమర్థంగా పనిచేయడంతోనే జిల్లా ఈ స్థాయికి చేరుకుందని కలెక్టర్ తెలిపారు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అన్ని విభాగాల సమన్వయంతో కార్యాచరణ చేపడుతున్నామని, దీని ద్వారా జిల్లా దేశవ్యాప్తంగా ఆదర్శ జిల్లాగా నిలవనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకుడు గుంతలు తవ్వాలి అనే పిలుపుతో జిల్లాలో చేపట్టిన సామూహిక కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల నుండి ప్రారంభమై జిల్లావ్యాప్తంగా విస్తరించి, దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పిల్లలలో పోషకాహార లోపం, ఎనీమియా వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మునగాకు వంటివి ఆహారంలో చేర్చడం ద్వారా ఎనీమియా రాకుండా నియంత్రించవచ్చని వివరించారు. వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో జిల్లాలో అవసరమైన శిక్షణా తరగతులు నిర్వహించి ఆహారపు అలవాట్లను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## 'కాళేశ్వరం' పై పినాకీ ఘోష్ రిపోర్ట్ ముమ్మాటికీ కాంగ్రెస్ కమిషన్ రిపోర్టే



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 05 (మహా):** తెలంగాణ రాష్ట్ర రైతులకు వరప్రదాయని ' కాళేశ్వరం ' ప్రాజెక్టు అని, కరువు కాటకాలతో అల్లాడిన రాష్ట్ర ప్రజానీకానికి ముందుచూపుతో, మాజీ సీఎం కేసీఆర్ దార్శనికతతో నిర్మించుకున్న ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల, ప్రజల ఉసురుపోసుకుంటుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రత్యక్షప్రసారం చేయగా.. ఈ కార్యాక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు హాజరై సావధానంగా విన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రేగా కాంతారావు మాట్లాడుతూ, కాళేశ్వరంపై వేసిన పినాకీ ఘోష్ కమిషన్ పూర్తిగా కాంగ్రెస్ కమిషన్ గా పనిచేసిందని, అది పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కమిషన్ రిపోర్టు మాత్రమేనని ఎద్దేవా చేశారు. కరువు, కాటకాలతో అల్లాడిన తెలంగాణ రాష్ట్రాన్ని సుభిక్షంగా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బతుకుదెరువు కోసం వలస పోయిన తెలంగాణ ప్రజలు రాష్ట్రం ఏర్పడ్డాక తిరిగి వచ్చి వ్యవసాయం చేసుకొని గౌరవంగా బ్రతుకుతున్నారని, అదే విధంగా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది వచ్చి ఇక్కడ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్రాన్ని నవ్వులపాలు చేయాలనుకొని కుట్రలకు తెరలేపిందని కానీ వాళ్ళు చేస్తున్న పనుల వల్లే ప్రజల ముందు నవ్వులపాలవుతున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడటం కాంగ్రెస్ కు ఇష్టం లేదని, అందుకే అధికారంలోకి వచ్చిన సుమారు రెండేళ్ళలో రెండులక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని, ఇచ్చిన ఏ హామీని కూడా సక్రమంగా అమలు చేయక కప్పదాటు వైఖరిని అవలంభిస్తోందని వి ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, భద్రాచలం పార్టీ ఇన్చార్జ్ మానె రామకృష్ణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మంతపురి రాజుగౌడ్, కొట్టి వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 05 (మహా):** కొత్తగూడెం ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో జరుగుతున్న చెట్లు తొలగింపు మరియు పరిసరాల క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఆవరణలో నిర్మించబోవు భవనాల, కంప్యూటర్ ల్యాబ్లు, తరగతి గదులు వాటికి అనుగుణంగా ప్రదేశాన్ని చదును చేయాలని సూచించారు. యూనివర్సిటీ ఆవరణలో ఖాళీ ప్రదేశంలో విస్తృతంగా ప్లాంటేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే పనస, టెకోమో, తెల్ల గన్నేరు మరియు మందారం మొక్కలను విస్తృతంగా నాటాలని ఆదేశించారు. యూనివర్సిటీ ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, మరియు ఇంజనీరింగ్ సిబ్బంది, యూనివర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే భవిష్యత్ నిర్మాణం

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**ఖమ్మం, మహా:** గిరిజన యువత భవిష్యత్తు పై దృష్టి పెట్టి, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని, విద్యతోనే జీవితంలో స్థిరత సాధించవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు ఖమ్మం పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపుతున్న పీఎంహెచ్ వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన, "చదువు కేవలం పరీక్షల కోసం మాత్రమే కాదు, జీవితం మలచుకునేందుకు సాధనంగా తీసుకోవాలి. మనసులో డాక్టర్ కావాలనో, కలెక్టర్ కావాలనో, ఉపాధ్యాయుడు కావాలనో ఉందంటే ఇప్పటి నుంచే దాని కోసం కృషి ప్రారంభించాలి. చదువుతోపాటు దృఢ సంకల్పం, క్రమశిక్షణ ఉంటే విజయం ఖాయం" అని ఉద్దేశ్యపూర్వకంగా చెప్పారు. పీఎంహెచ్ వసతిగృహంలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతి సౌకర్యాలను పరిశీలించిన రాహుల్, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని, అవసరమైతే వారి అభివృద్ధి కోసం లైబ్రరీ పుస్తకాల సంఖ్యను పెంచుతామని, కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, డిప్యూటీ డైరెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్) విజయలక్ష్మి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నారాయణ రెడ్డి, వైరా ఏటీడీవో భారతీదేవి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాలు



**ఖమ్మం, మహా:** దేశ జనాభాలో 60%పైగా ఉన్న బీసీలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏండ్లు సమీపిస్తున్నా రాజ్యాధికారంలో బీసీలకు సరైన వాటా లభించకపోవడం, చాలా కులాల వాళ్లు చట్టసభల్లో కాలు కూడా పెట్టకపోవడం బాధాకరమన్నారు. బీసీలపై ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా వివక్ష కొనసాగుతుండడం విచారకరమని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా , ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని,ప్రతి వార్షిక బడ్జెట్ లో 20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ ఆర్భాటంగా ప్రకటించి అధికారంలోకి వచ్చాక మాయమాటలతో కాలం వెళ్లదీస్తున్నదని కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు.కామారెడ్డి డిక్లరేషన్‌లో, ఎన్నికల మేనిఫెస్టోలో,ప్రచార సభల్లో చేసిన వాగ్దానం మేరకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరాల్సిందేనని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.

FOLLOW: @ANNTELUGU
6-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మం విద్యుత్ శాఖలో షాకింగ్ స్కాం!

## వ్యవసాయ కనెక్షన్ మంజూరుకు లంచం

- విజిలెన్స్ దాడితో దొరికిన అవినీతి గుట్టు
- రూ.90,000 వసూలు చేసిన అసిస్టెంట్ ఇంజనీర్, లైన్‌మన్ సస్పెండ్



**ఖమ్మం, మహా:** అధికార పదవిని అవినీతి సాధనంగా మలుచుకుంటే ఎంతటి పరిణామాలు కలుగుతాయో ఖమ్మం విద్యుత్ శాఖలో తాజా ఘటన మరోసారి నిరూపించింది. తిరుమలాయపాలెం ఎలక్ట్రికల్ శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్. భాస్కరరావు, లైన్‌మన్ యు. జగత్ జీవన్ లు కలిసి రైతుల నుంచి రూ.90 వేల లంచం వసూలు చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. చింతల్ తండాకు చెందిన రైతులు కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కొరకు దరఖాస్తు చేసిన సమయంలో అధికారులే డబ్బు డిమాండ్ చేశారని తెలిసింది. "ఒక్క కనెక్షన్ మంజూరు కోసం రూ. లక్ష ఇవ్వాలి" అని నిబంధనల పేరుతో బెదిరింపులకు పాల్పడ్డారని బాధిత రైతులు ఆరోపించారు. వారు ఎట్టకేలకు రూ.90,000 ఇవ్వగా అప్పటి నుండి అధికారులు వేగం చూపినట్లు వినిపించింది. ఈ వ్యవహారం కొంతకాలం గోప్యంగానే ఉన్నప్పటికీ, చివరికి విజిలెన్స్ విభాగానికి చేరింది. ప్రత్యేక విచారణ అనంతరం నిజాలు బహిర్గతమయ్యాయి. ఫిర్యాదుదారుల వద్ద ఉన్న ఆధారాలతో పాటు ఆడియో రికార్డింగులు, లావాదేవీల జాబితా ఆధారంగా అధికారులు బలమైన కేసు నమోదు చేశారు.

### సస్పెన్షన్, విచారణ, హెచ్చరిక

విజిలెన్స్ నివేదిక ఆధారంగా టీజీఎన్‌పీడీసీఎల్ యాజమాన్యం ఈ ఘటనపై తక్షణమే స్పందించింది. ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా, డిపార్ట్మెంటల్ విచారణ ప్రారంభించినట్లు అధికారిక ప్రకటనలో స్పష్టం చేశారు. "వినియోగదారులకు నాణ్యమైన సేవలే మా ధ్యేయం. ఎటువంటి అవినీతిని సహించం. బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం," అని సంస్థ తరపున విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ శాఖపై నమ్మకం ఉన్న ప్రజలకు ఇది ధైర్యాన్ని ఇచ్చే చర్యగా మారిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### అవినీతి వివరాలకు ప్రత్యేక హెల్ప్‌లైన్

అధికారుల దుర్వినియోగం, లంచాల డిమాండ్‌లపై ప్రజలు స్వేచ్ఛగా ఫిర్యాదు చేయాలని టీజీఎన్‌పీడీసీఎల్ విజ్ఞప్తి చేసింది. సమాచారం ఇవ్వడానికి విశ్వసనీయ హెల్ప్‌లైన్ నంబర్ 92810 33233 అందుబాటులో ఉంచారు. "మీ సమాచారం గోప్యంగా ఉంచబడుతుంది. ఎవరైనా అవినీతి పాల్పడినట్టు అనుమానం ఉన్నా, వెంటనే సమాచారం ఇవ్వండి" అని సంస్థ పేర్కొంది.

## ఆశా వర్కర్లకు 26 వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలి



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 05 (మహా):** ప్రజల కోసం నిరంతరం కష్టపడుతు, వారి ఆరోగ్య క్షేమాలు కంటికి రెప్పలా కాపాడుతున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా డే ల సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన మీటింగ్లలో భూక్య రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఆశ వర్కర్ల చేత చేపిస్తూ, వారి శ్రమను గుర్తించకుండా కనీస వేతనాలు అమలు చేయకుండా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చెల్లిస్తున్నట్లూ ఫిక్స్ వేతనం కూడా ఇవ్వకుండా పారితోషికాల పేరుతోటి వేతనం చెల్లించడం సరైనది కాదన్నారు. ఫిక్స్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు కనీస వేతనం 26,000 ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు లిక్కి బాలరాజు, రామ సీత, గంగ, లత, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు

## ఖతీజాబేగంపై చర్యలు తీసుకోవాలి



**ఖమ్మం సిటీ, మహా:** ఎగ్జిక్యూటీవ్ కమిటీకి సంబంధం లేని వ్యక్తిని సంస్థ ట్రెజరర్‌గా నియమించి ఖాతాను ఓపెన్ చేసి ఐదేళ్లుగా మోసం చేస్తున్న ది గాడ్ థెరిస్సా మహిళా మండలి అధ్యక్షురాలు ప్రెసిడెంట్ ఖతీజాబేగంపై చర్యలు తీసుకోవాలని మహిళా మండలి సభ్యురాలు నాగరాణి, ఉమ డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సంస్థలో జరుగుతున్న మోసాలపై తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీకి, జిల్లాలోని డిపిపిసియుకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, ఈ కేసును ఇల్లందు సిఐకి బదిలీ చేశారని తెలిపారు. కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఇప్పుడు సంస్థకు ఎన్నికలు నిర్వహిస్తామంటూ కార్యవర్గ సభ్యులకు తెలియకుండా ప్రెసిడెంట్ ఏకపక్ష నిర్ణయంతో ఎన్నికల నోటీసులను జారీ చేశారని పేర్కొన్నారు. సంస్థలో జరుగుతున్న అన్యాయాలు, ఆర్థిక లావాదేవీలకు మణుగూరు ప్రాజెక్టు మేనేజర్ సాగర్ రెడ్డి, ఖమ్మం డిపిఎం సత్యకుమార్ అండదండలున్నట్లు ఆరోపించారు. ఫోర్జరీ సంతకం చేశానని తప్పును అంగీకరించి లెటర్ రాసి ఇచ్చి ఖతీజాబేగం ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హురాలని తెలిపారు. వెంటనే ఆమెపైనా, ఆమెకు సహకరించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో సంస్థ సభ్యులు పద్మ, రాణి, రమ, లక్ష్మీ , సంజన తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యం



**ఖమ్మం,మహా:** ఖమ్మం జిల్లాలో పెండింగ్ ఉన్న 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో మంగళవారం చర్చించి పలు సూచనలు చేశారు. ఖమ్మం జిల్లాలో 7229 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా 6107 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయ్యాయని, 655 ఇండ్లు పురోగతిలో ఉన్నాయని, 467 ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేదని అధికారులు కలెక్టర్ కు నివేదిక అందించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రారంభం కాని 467 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మినహాయిస్తే ఖమ్మం జిల్లాలో 6762 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉంటాయని, వీటిలో 5630 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటికే పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేశామని, మిగిలిన 1132 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు పంపిణీ చేయడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## నేడు ప్రజా వేదిక ను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, ఆగస్టు 5 మహా:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు సంబంధించిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలోని ఈజీఎస్ కార్యాలయం లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ యం.యర్రయ్య తెలిపారు. మంగళవారం తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు..మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో ఏప్రిల్-1, 2024 నుంచి 31, మార్చి 2025 వరకు జరిగిన పనుల పై సామాజిక తనిఖీ ప్రజా వేదిక ను నిరవహించనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాలలో జూలై 25 నుంచి ఆగస్టు 5 వరకు 32 గ్రామ పంచాయతీలలో క్షేత్ర స్థాయిలో సామాజిక తనిఖీ సిబ్బందిచే నిర్వహించిన తనిఖీ నివేదిక లపై బుధవారం ఉదయం 10 గంటలకు ప్రజా వేదిక ను నిర్వహించనున్నట్లు తెలిపారు. కావునా ఉపాధి హామీ పథకం కూలీలు, మేట్లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు లు ఉన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# గోడ గడియారాల పంపిణీ



**చింతకాని, మహా:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ఫోటోతో ముద్రించిన గోడ గడియారాలను సీతంపేట గ్రామంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు, జోనల్ ఇఛార్జ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు, శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, మాజీ ఎంపీటీసీలు ఒర్సు వీరభద్రం, నారపోగు యాకోబు, మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేగ్గళం పాండు రంగా చారి, దేవాదాయ కమిటీ మెంబెర్ షేక్ హుస్సేన్, కాటమనేని పుల్లయ్య,తోటకూరి నాగేశ్వరావు,రాగ వెంకట్రావు, మేడ ప్రసాద్, ఆవుల బాబు, రాగ రామయ్య, కంచర్ల పూర్ణ, బూర బ్రహ్మం, ఆవుల లింగయ్య,మార్నాపూడి వెంకటేశ్వర్లు మరియు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# వైరల్ ఫీవర్స్ నివారణకు డ్రై డేలు చేపట్టాలి: డీఎంహెచ్ఓ కళావతిబాయి



**మధిర, మహా:** వైరల్ ఫీవర్స్ విస్తరించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బానోత్ కళావతి బాయి సూచించారు. మంగళవారం మధిర మండలం దెందుకూరి పీహెచ్‌సీని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పారా మెడికల్ సిబ్బంది ప్రతిరోజూ డ్రై డే నిర్వహించాలన్నారు. అలాగే ఫీల్డ్ లెవల్‌లో లైన్ డిపార్ట్‌మెంట్ సిబ్బందితో కలిసి సమన్వయంగా పని చేయాలని ఆదేశించారు. పీహెచ్‌సీలో సిబ్బంది హాజరు పట్టీని పరిశీలించిన డీఎంహెచ్ఓ, ఫీల్డ్ విధుల్లో ఉన్న సిబ్బంది వివరాలను డాక్టర్ పృథ్వీ ద్వారా తెలుసుకున్నారు. పీహెచ్‌సీలకు ఇచ్చిన టార్గెట్ల మేరకు కాన్పులు నిర్వహించాలని సూచించారు. తరువాత మహాదేవపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న పల్లె దవాఖానా పనులను పరిశీలించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి. వెంకటేశ్వర్లు, డాక్టర్ చెరుకూరి దివ్య శృతి, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులపై టీజీఎంసీ దాడులు ఆపాలి



**కారేపల్లి, మహా :** పల్లెల్లో ప్రథమ చికిత్స అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న గ్రామీణ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) దాడులు చేయటం ఆపాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం కారేపల్లిలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీజీఎంసీ అనుచితదాడులతో గ్రామీణ వైద్యులను భయభ్రాంతలకు గురిచేస్తుందన్నారు. 2004లో వైస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందించే కార్యక్రమం చేపట్టిందన్నారు. దీనికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 65వేల మంది ధరఖాస్తులు చేసుకున్నారని దానిలో 55 వేల మంది అర్హులుగా తేల్చారన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణంతో దానికి నిధులు కేటాయింపు లేక ఆ ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రక్రియను కొనసాగిస్తుందని ఆశించామన్నారు. టీజీఎంసీ గ్రామీణ వైద్యులపై దాడి చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవటం విచారకరమన్నారు. క్వాలీఫైడ్ వైద్యులు పల్లెల్లో వైద్య సేవలు అందించటానికి ముందుకు రాక పోవటంతోనే ప్రజలు గ్రామీణ వైద్యులపై ఆధారపడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో గ్రామీణ వైద్య సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, కార్యదర్శి జీ. వెంకట్రామయ్య, మండల నాయకులు వీరయ్యచౌదరి, రఘు, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## విద్యార్థుల ఆహార విషయంలో జాగర్తలు తీసుకోవాలి

- సిబ్బంది పర్యవేక్షణ లేక తప్పులు జరుగుతున్నాయి
- కల్లూరు గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో సంఘటన హెచ్చరికగా భావించాలి
- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**ఖమ్మం, మహా:** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాల, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్, గురుకులాలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు సరఫరా చేస్తున్న అల్పాహారం, భోజనాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని, కల్లూరు గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో జరిగిన పరిణామాలు ఒక హెచ్చరికగా భావించి ఇకముందు ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ప్రిన్సిపాల్, హెచ్ఎం, వార్డెన్లపై ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఇన్స్టిట్యూషన్లలో పనిచేయుచున్న ప్రిన్సిపాల్, హెచ్ఎం వార్డెన్ లతో, ఐటిడిఏ పీవో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఐటిడిఎ పీవో మాట్లాడుతూ, ఒకటిన్నర సంవత్సరాలుగా మన ఇన్స్టిట్యూషన్లో చదివే విద్యార్థిని విద్యార్థుల చదువుపరంగా గాని, ఆహార విషయంలో గాని, ఆరోగ్య విషయంలో గానీ ఎటువంటి పొరపాట్లు జరగలేదని, కానీ ఈ మధ్యకాలంలో సిబ్బంది నిర్లక్ష్యం, వార్డెన్, హెచ్ఎం, ప్రిన్సిపాల్ ల అశ్రద్ధ వలన తప్పులు జరుగుతున్నాయని, ఇక ముందు ఇలా జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మీపై ఉందని అన్నారు. కమిషనర్ జాయిన్ అయి వారం రోజులు కూడా కాలేదని ఈ లోపల మన జిల్లాలో ఉన్న ఇన్స్టిట్యూషన్లో ఇటువంటి తప్పులు దొర్లడం చాలా క్షమించరాని విషయమని, ఎవరిని ఉపేక్షించమని ఇకముందు ఇటువంటి పరిమాణాలు ఏ ఇన్స్టిట్యూషన్లో జరిగిన ఆ సిబ్బందిపై క్రిమినల్ కేసులు పెట్టి శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విద్యార్థులకు అందించే ఫుడ్ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని అన్నారు. ప్రతి ఇన్స్టిట్యూషన్లో ఫుడ్ విషయంలో ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, వండిన ఆహారాన్ని ముందుగా ప్రిన్సిపాల్, హెచ్ఎం, వార్డెన్, ఉపాధ్యాయులు తిన్న తర్వాతనే సర్టిపై చేసి పిల్లలకు పెట్టాలని, పిల్లలు భోజనాలు చేసిన తర్వాత అస్వస్థకు గురి అయితే సర్టిపై చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ విజయలక్ష్మి, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, ఏటీడీవోలు సత్యవతి, భారతీదేవి, ఖమ్మం జిల్లాలోని ప్రిన్సిపాల్, హెచ్ఎం, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# 7న కొబ్బరి కాయల అమ్మకాని వేలం

**కారేపల్లి, మహా :** దసరా సందర్భంగా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే జాతరలో కొబ్బరికాయల అమ్మకానికి వేలం పాటను ఈనెల 7న నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు ఒక ప్రకటనలు తెలిపారు. సెప్టెంబర్ 26 వ తేదీ నుంచి అక్టోబర్ 6వ వరకు 11రోజులు పాటు జరిగే జాతరలో కొబ్బరి కాయలు, పూజసామాగ్రీ అమ్మకాలకు గత నెల 17, 28 తేదిలలో వేలం పాటలు నిర్వహించగా పాటదారులు ముందుకు రాలేదు. దీంతో కొబ్బరికాయల వేలం వాయిదా పడిరది. దీనికి సంబంధించి ఈనెల 7వతేదిన వేలం పాట నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.



# కాళేశ్వరం వందల కోట్లు ఎవరు మింగారు?

## కాళేశ్వరం పిల్లర్ల పాపం ఎవరిది?

**ఖమ్మం, మహా:** లితెలంగాణ రాజకీయ వాతావరణాన్ని గణనీయంగా తుడిచిపెట్టేస్తున్న చర్చ %–% కాళేశ్వరం ప్రాజెక్టు %–% దానిపై వస్తున్న వ్యాఖ్యలు, నివేదికలు, ఆరోపణలు, ప్రతిఆరోపణలతో రాష్ట్ర ప్రజలను ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేశాయి. నేడు ఈ విషయంలో అధికార–ప్రతిపక్ష నేతల మధ్య తీవ్ర మాటల తూటాలు పేలిపోతున్నాయి. ముఖ్యంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేసిన వ్యాఖ్యలు అధికార పార్టీ వైఖరికి ప్రతీకగా నిలుస్తున్నాయి. మరోవైపు, మాజీ మంత్రి హరీష్ రావు ప్రత్యుత్తరంగా చేసిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఈ ఘర్షణను మరింత రాజేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో "కాళేశ్వరం ఎవరిదీ?" అనే ప్రశ్నను ప్రజలు, విశ్లేషకులు ప్రశ్నించకుండా ఉండలేకపోతున్నారు. ఈ శక్తిమంత రాజకీయ దాడుల్లో నిజమెవరిది? బాధ్యత ఎవరిది? దోషులు ఎవరు? రాష్ట్రవ్యాప్తంగా ప్రజల చర్చలలోనూ, మీడియా హెడ్లైన్స్‌లోనూ, అసెంబ్లీ ప్రాంగణంలోనూ కాళేశ్వరం కమిషన్ నివేదిక చుట్టూ రాజకీయుల మాటల యుద్ధం మిన్నంటుతోంది మంగళవారం జిల్లాలో పర్యటించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇచ్చిన తీవ్ర వ్యాఖ్యలు కొత్త సంచలనం రేపాయి. "కాళేశ్వరం ప్రాజెక్టుకి అప్పటి క్యాబినెట్ అనుమతులున్నాయంటూ బీఆర్ఎస్ నేతలు చెప్పడమంటే పచ్చిబూతు చెప్పడమే," అంటూ ఆయన విమర్శలు గుప్పించారు. ప్రజలను మభ్యపెట్టే పని బీఆర్ఎస్ నేతలు



చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. "మామ, అల్లుడు కూర్చొని పిల్లర్లను ఎలా సరిచేస్తారు?" అంటూ ఆయనే కాదు –ప్రజలు కూడా ఇప్పుడు ఇదే ప్రశ్నిస్తున్నారు. జస్టిస్ జీ. నాగేశ్వరరావు కమిటీ నివేదిక కేవలం ఒక రాజకీయ మారణాయుధం కాదు, అది గత పాలనలో జరిగిన అవకతవకల ముసుగులో దాగిన నిజాల గ్రంథమని పొంగులేటి స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఈ నివేదికను పెట్టి చర్చిస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలోనే చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూ, "బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు చర్చకు పిలవండి అంటున్నారు %–% కానీ చర్చ అనేది మేమే మొదలు పెట్టాం" అని మంత్రి చెప్పారు.

### ప్రస్తుతం అసలైన ప్రశ్నలు ఇవే

- పిల్లర్లు కూలిన తర్వాత సాంకేతిక నిపుణుల జవాబుదారీ ఎక్కడ?
- కంపెనీలు ఎవరికి చెందినవు?
- ప్రాజెక్టు విలువలు ఎందుకు ద్విగుణీకరించబడ్డాయి?
- ఒకే పనిని పలు దఫాలుగా టెండర్లు పిలవడంలో మాయేమిటి?
- బీఆర్ఎస్ హయాంలో జరిగిన భయంకర అవినీతికి ఇప్పటికీ గుండె చప్పుడు వినిపిస్తోందా?

బీఆర్ఎస్ నేతల ఉతికారే శబ్దాల మేఘగర్భం తప్ప వర్షం కాదు అంటూ, "ఏం ఉతికికారేస్తారు బట్టలా?" అనే పదాలతో ఎద్దేవా చేశారు. ఇక మరోవైపు, ప్రతిపక్షం మాత్రం దిగి వచ్చి రాజకీయ రక్షణ కోసం హరీష్ రావు ఆధ్వర్యంలో కాళేశ్వరం నివేదికపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కేసీఆర్‌ను విమర్శించడం కోసమే ఈ కమిషన్ ఏర్పాటు అయిందని, నివేదిక తప్పుడు ఆరోపణల సమాహారమని హరీష్ రావు మండిపడ్డారు. "కేసీఆర్ బాధ్యత మాత్రమే నిర్వర్తించారు. రాజకీయ జోక్యం ఎక్కడుంది?" అంటూ ఆయన సూటిగా ప్రశ్నల వర్షం కురిపించారు. అయితే, ప్రజల ప్రశ్నలు మాత్రం హరీష్ రావు సమాధానాలకు బదులుగా మరోసారి ప్రశ్నలకే మారుతున్నాయి.

# అణగదొక్కపడుతున్న ఆదివాసీలు



**కారేపల్లి, మహా :** అడవిని నమ్ముకోని జీవిస్తున్న ఆదివాసీలను పాలకులు అణగదొక్కుతున్నారని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు విమర్శించారు. మంగళవారం కారేపల్లి మండలం ఎర్రబోడులో అదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గూడెలలో అభివృద్ధికి దూరంగానే ఉంటున్నాయన్నారు. ఎస్టీ,ఎస్టీ సబ్ ప్లాన్ ఉన్నా ఆ నిధులు పక్కదారి పడుతుండటంతో గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవటం లేదన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయకుండా పారెస్టు అధికారులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అటవీ హక్కుచట్టంలో మార్పులు చేస్తూ అడవి నియమాలను తీసుకవస్తుందన్నారు.దీంతో అదివాసీలను అడవుల నుండి తరిమివేసి కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టపెట్టాలని కుయుక్తులు పన్నుతుందన్నారు. ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ లేక పోవటంతో ఈ ప్రాంత గిరిజనులు సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం సందర్భంగా హక్కుల దినంగా ప్రతి గిరిజన గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కుర్సం భద్రకాళి, వజ్జా సామ్రాజ్యం, చరప ఈశ్వరి, వజ్జా అనంతమ్మ, వజ్జా లక్ష్మి, రత్నకుమారి పాల్గొన్నారు.

# ఫేక్ హాజరుతో పంచాయతీ కార్యదర్శులు

**ఖమ్మం, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పంచాయతీ కార్యదర్శులు విధులకు హాజరుకాకుండానే మొబైల్ యాప్‌లో తప్పుడు హాజరు నమోదు చేసిన విషయం కలకలం రేపుతోంది. ప్రభుత్వ అధికారిక యాప్ అయిన పిఎస్ యాప్ లో నకిలీ ఫొటోలు అప్‌లోడ్ చేసి, విధులకు హాజరైనట్లుగా చూపించిన పద్ధతిపై జిల్లా యంత్రాంగం సీరియస్ అయింది. ఈ ఘటనపై భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల కలెక్టర్లు కఠిన చర్యలకు ఉపక్రమించారు. గత జులై నెలలో సుమారు 50 మంది పంచాయతీ కార్యదర్శులు పి ఎస్ యాప్ లో హాజరు నమోదు చేసుకున్నా, వాస్తవానికి వారు విధులకు హాజరుకాలేదని అధికారులు గుర్తించారు. దీనిపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్లు ఈ పంచాయతీ పోర్టల్‌లోని డేటా, పి ఎస్ యాప్ ఫొటోలను సమీక్షించి నిజానిజాలను వెలికితీశారు. ఈ విచారణలో భాగంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 42 మంది, ఖమ్మం జిల్లాలో 8 మంది, మొత్తం 50 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అంతేకాక, కొందరు కార్యదర్శులను విధుల నుంచి తాత్కాలికంగా తొలగిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఈ 50 మందిలో ఎక్కువగా బుర్గంపహాడ్, గుండాల, పాల్వంచ, ములకలపల్లి మండలాలకు చెందిన వారే ఉన్నారు. కొన్ని చోట్ల ఒకే వ్యక్తి రెండు వేర్వేరు పంచాయతీల్లో హాజరైనట్లుగా చూపినట్లు కూడా అధికారులు గుర్తించారు. తప్పుడు హాజరుతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడమే కాకుండా, గ్రామ పరిపాలనపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని కూడా దెబ్బతీశారని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యలు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 43, 52 ప్రకారం తీసుకుంటున్నట్లు కలెక్టర్ కార్యాలయం తెలిపింది. అలాగే, జీవో ఎంఎస్ నెంబర్ 108, తేదీ 26.09.2018 ప్రకారం ఇది క్రమశిక్షణా చర్యల కిందకు వస్తుందని పేర్కొంది. ప్రస్తుతం, ఈ కార్యదర్శులు మూడు రోజుల్లోగా తమ వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. వారిచ్చిన సమాధానాలు సంతృప్తికరంగా లేకపోతే, డిపార్ట్‌మెంటల్ చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఇలాంటి చర్యల ద్వారా ప్రజల నిధులను కాపాడటంతో పాటు, ప్రభుత్వ సేవలను మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కలెక్టర్ కార్యాలయం స్పష్టం చేసింది. పంచాయతీ స్థాయిలో పర్యవేక్షణ లోపాలు ఇకపై తలెత్తకుండా చూడటంలో ఇది ఒక కీలకమైన చర్యగా భావించవచ్చు.

# తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు మంజులను మానవత్వంతో ఆదుకోండి

## కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**మహా న్యూస్ ,కొత్తగూడెం:** తెలంగాణ ఆత్మ గౌరవాన్ని చాటుతూ తనదైన శైలిలో మలిదశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన పిడిఎస్యు నాయకురాలు మంజులను తెలంగాణ ప్రజలు మానవత్వంతో ఆదుకోవాలని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి పేర్కొన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో అనారోగ్యంతో మంచం పట్టిన తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు మంజులను ఆమె పరామర్శించి రూ .5000 ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎంతో చైతన్యవంతంగా విద్యార్థుల సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తూ మరొక పక్క స్వరాష్ట్రం కోసం నిడదించిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో మంజుల ఒక ప్రత్యేక పాత్ర పోషించిందని అన్నారు. ప్రస్తుతం ఆమె హృదయ కోశ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేక మంచాన పడి ఆవేదన చెందుతుంది అన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకులు కళాకారులు మేధావులు మానవత్వం గల మనుషులు ఆమెకు ఆర్థిక చేయూతనిచ్చి ప్రాణ బిక్ష పెట్టాలని ప్రాదేపడ్డారు. ప్రస్తుతం మంజుల భర్త కొండ జంపన్న ఇప్పటికే రెండు లక్షలకు పైగా ఖర్చు పెట్టారని మెరుగైన వైద్య చికిత్సల కోసం ఆర్థిక స్తోమత లేక ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం రాజీలేని



పోరాటాలు చేసిన మంజుల దీనస్థితిని గమనించి ప్రతి ఒక్కరూ సాయం చేసేందుకు మానవత్వంతో ముందుకు రావాలని కోరారు. అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితిని క్షుణ్ణంగా తెలుసుకొని కొల్లి ఫౌండేషన్ ద్వారా తనకు తోచిన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట ఫౌండేషన్ సభ్యులు గుగులోతు రుప్లా నాయక్ పాల్గొన్నారు.